


## ప్రపంచం చూపు సోషలిజం వైపు


# సాయి సూర్య

శనివారం 22 ఫిబ్రవరి 2025 పేజీలు : 4


# కేశంపేట్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

# కేంద్ర ప్రభుత్వ స్కాలర్ షిప్ కు ఎంపిక










షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (ఫిబ్రవరి 21) కేశంపేట్ మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు కేంద్ర ప్రభుత్వ స్కాలర్ షిప్ లకు ఎంపికయ్యారు. పాఠశాల హెచ్ఎం విద్యార్థులను టీచర్లను అభినందించారు. 8వ తరగతి లో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన నేషనల్ మీన్స్ కం మెరిట్ పథకం కింద ఉపకార వేతనాల కు సంబంధించిన పరీక్ష రాసిన విద్యార్థులు ఎంపికయ్యారని 9వ తరగతి నుంచి ప్రతి ఏటా 12 వేల రూపాయలు ఈ విద్యార్థులకు ఉపకార వేతనంగా అందుతాయని ప్రధానోపాధ్యాయురాలు వెల్లడించారు. ఉపకార వేతనాల కు ఎంపికైన ముగ్గురు విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు ఈ విద్యార్థులలో ఆదిత్య, తల్లిదండ్రులు వ్యవసాయం పై ఆధారపడి ఉన్నారని మరియు సరయు విద్యార్థిని తల్లిదండ్రులు ప్రైవేటు ఉద్యోగస్తులని చందన, తల్లిదండ్రులు కూలి మేస్త్రి పని చేసుకుంటూ కూతురిని చదివిస్తున్నారని కష్టపడి పిల్లలను చదివిస్తున్న ఈ మూడు కుటుంబాలను కేంద్ర ప్రభుత్వ సాయంతో పై చదువులకు ఎంతో ఉపయోగపడుతుందని మండల ఉపాధ్యాయులు విద్యాధికారి అభినందిస్తున్నారు.


మిగతా 2లో


## రామోజీ ఫిలిం సిటీ లో పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలి



సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య డిమాండ్.


వివరాలు 4లో





## కేశమోని ఔదార్యం..!

- పెద్దగుట్ట తండాలో బోరు బావి తవ్వించిన సదర్ శ్రీను
- క "న్నీ" టి కష్టాలను దూరం చేసిన వైనం
- సేవకుడిని దీవించిన గిరిజనులు

# కేశమోని ఔదార్యం..!

- పెద్దగుట్ట తండాలో బోరు బావి తవ్వించిన సదర్ శ్రీను
- క "న్నీ" టి కష్టాలను దూరం చేసిన వైనం
- సేవకుడిని దీవించిన గిరిజనులు



నందిగామ సూర్య న్యూస్ టుడే ఫిబ్రవరి 21
ఊరికిచ్చిన మాట నిలుపుకున్నారు సదర్ శీను. నందిగామ మండల కేంద్రము పరిధిలోని పెద్దకుంట తండాలో శుక్రవారం నందిగామ సదర్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కేశ మోని శ్రీనుయాదవ్ సొంత ఖర్చులు వెచ్చించి బోరుబావి తవ్వించారు. గుక్కెడు మంచినీళ్లు దొరక్క అల్లాడుతున్న గిరిజన ప్రజల కన్నీటి కష్టాలు దూరం చేసిన సదర్ శీను సేవలను ఈ ప్రాంత గిరిజనులు కొనియాడుతున్నారు. ఈనెల 15వ తేదీన సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న సదరు శీనుకు తాగునీటి కష్టాల గోడు వినిపించారు. ఉదార స్వభావంతో సదర్ శీను బోర్ వేయిస్తానని అప్పట్లో మాట ఇచ్చారు.

ఇచ్చిన మాట ప్రకారం శుక్రవారం బోర్ బావి తవ్వించారు. యువ నాయకుడు సదర శీను ఔదార్యం ఈ ప్రాంతంలో హాట్ టాపిక్ గా మారింది. ఈ కార్యక్రమంలో రెడ్డిమోని అంతయ్య, రెడ్డిమోని నరసింహ, బొమ్మగళ్ళ లింగం, అగ్గి మహేష్ ,ఎరుకల నరేష్, అస్లీ గిరిజనులు తదితరులు ఉన్నారు.

# జెర్రిపోతుల బిక్షమయ్య గౌడ్ మరణం సిపిఎం పార్టీకి తీరని లోటు

## సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి



చండూర్ ఫిబ్రవరి 21 (సూర్య టుడే):
చండూరు మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన జెర్రీ పోతుల భిక్షమయ్య ప్రజాసంఘాలలో చురుకుగా పాల్గొని గీత కార్మిక సంఘం కూలి సంఘాల్లో పాల్గొని ముందు నడిచినటువంటి కామ్రేడ్ బిక్షమయ్య అకాల మరణం పార్టీకి తీరనిలోటని సుధాకర్ రెడ్డి అన్నారు. వారి కుటుంబానికి సిపిఎం పార్టీ నల్గొండ జిల్లా కమిటీ పక్షాన ప్రగాఢ సానుభూతి ప్రకటించి వారికి ఎల్లవేళలా అండదండలు ఇస్తామని ఆయన అన్నారు వారి కుమారుడు అయిన జెర్రీపోతుల ధనంజయ గౌడ్ పార్టీలో చండూరు మండల కార్యదర్శిగా పనిచేస్తూ చురుగ్గా పాల్గొంటూ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళు_న్నాడని ఆయన సహకారంతో ముందుకు నడిచేవాడని వారు కొనియాడారు. ఈ సంతాపం తెలియజేసిన వారిలో కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, చిన్నపాక లక్ష్మీనారాయణ, పాలడుగు నాగార్జున, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నాంపల్లి చంద్రమౌళి, మల్లం
మహేష్, సిఐటియు మండల నాయకులు లింగయ్య, వెంకటేశ్వర్లు, పగిళ్ల బిక్షం, నల్లగంటి లింగస్వామి, కత్తుల సైదులు, హమాలి సంఘం నాగరాజు, యాదయ్య, తదితరులు ఉన్నారు.

# ప్రపంచం చూపు సోషలిజం వైపు

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండా శ్రీశైలం

చండూర్ ఫిబ్రవరి 21 సూర్య టుడే): సమాజంలో అన్ని సమస్యలకు పరిష్కారం అంతిమంగా సోషలిజమేనని సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. శుక్రవారం చండూరు మండల కేంద్రంలోని రెడ్ బుక్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం సిహెచ్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఈ దేశంలో పేదరికం దరిద్రం నిరుద్యోగం, తీవ్రమైన ఆర్థిక అసమానతల తో పాటు సమస్త సమస్యలకు అంతిమ పరిష్కారం సోషలిజం మాత్రమేనని వారన్నారు. 1848లో మార్క్స్ ఎంగిల్స్ రాసిన కమ్యూనిస్టు మేనిఫెస్టో ప్రపంచ చరిత్ర గతిని మార్చిన ఒక మహా పుస్తకం అని దాని ఆధారంగానే ఈ ప్రపంచంలో అనేక విప్లవాలకు అంకురార్పణ జరిగిందని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం నూతన ఆర్థిక విధానాలను వేగంగా అమలు చేస్తూ దేశ సంపదను స్వదేశీ విదేశీ కార్పొరేట్ శక్తులకు ధారా దత్తం చేస్తుందని విమర్శించారు. ఈ విధానాలపై ప్రజలు ప్రశ్నించకుండా మతతత్వాన్ని రెచ్చగొడుతూ ప్రజలను విభజిస్తూ తమ రాజకీయ పబ్బం గడుపుతుందని ఆవేదన వ్యక్తం చేశాం ు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 50 లక్షల 65 వేల 345 కోట్ల బడ్జెట్ కార్పోరేట్ శక్తులకే తప్ప దేశ ప్రజలకు ఏమాత్రం ఉపయోగంలేదని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఇచ్చిన



వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మార్చిలో పెట్టబోయి రాష్ట్ర బడ్జెట్ ఇచ్చిన హామీల అమలకు సరిపడా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డిని గెలిపించాలని ఎన్నికల ప్రచారం



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 21

చింతపల్లి మండలంలోని గోడుకొండ్ల, కుర్మేడు, కురంపల్లి, వింజమూరు ఉపాధ్యాయులను కలిసి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డి.తన గెలుపు కొరకు ఎన్నికల ప్రచారంలో భాగంగా కుర్మేడు ఎక్స్ రోడ్డు వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి సమ్మిడి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు మార్గదర్శకం వహించే దిశగా భారతదేశాన్ని తీసుకపోతున్నటువంటి ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో అన్ని ఎన్నికలు కూడా భారతీయ జనతా పార్టీ ప్రజల ఆశీస్సులతో విజయపతంగా నడుస్తుంది రాబోయే రోజుల్లో దక్షిణ భారత రాష్ట్రాలతో పాటు తెలంగాణ రాష్ట్రంలో కూడా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందని తెలంగాణలో జరుగుతున్నటువంటి మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుస్తున్నారని అన్నారు. ప్రధాన పార్టీలకు సంబంధించినటువంటి అభ్యర్థులను పెట్టకుండా ముందే ఓటమిని అంగీకరించారు. అలాగే విజ్ఞులైన ఉపాధ్యాయులు దేశ భవిష్యత్తు దృష్ట్యా భారతీయ జనతా పార్టీ బలపరిచిన పులి సర్వోత్తమ్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సముద్రాల నగేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు , దావ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ ఎరిగిశెట్టి అనిత, సీనియర్ నాయకులు కనిగిరి గోవర్ధన్, కుక్కడపు రామకృష్ణ, రాజేష్ సాగర్, బాల్ జంగయ్య గౌడ్, కట్ట సైదులు, గొడుగు శ్రీనివాస్ యాదవ్, బజారు మహేష్, గోవింద్ రాజు తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కర్నే కోట భాస్కర్ ఇక లేడు.

### ప్రగాఢ సానుభూతి తెలిపి కుటుంబాన్ని ఓదార్చిన ప్రేమ్ కుమార్ గౌడ్.





షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (ఫిబ్రవరి 21) :కేశంపేట్ మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో కర్నేకోట భాస్కర్ ఆకస్మికంగా మరణించిన విషయం తెలుసుకున్న గ్రామ యువ నాయకులు కానం ప్రేమ్ కుమార్ గౌడ్, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ అంత్యక్రియల నిమిత్తం 5000 వేల రూపాయలు కుటుంబ సభ్యులకు అందించి భాస్కర్ మరణం ఎంతో బాధాకరమైన విషయమని అన్నారు.

## అఖిలేష్- లాస్య వివాహవేడుకల్లో కావాలి బుగ్గ రాములు, మాదగోని జంగయ్య గౌడ్



మంచాల, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 21
మంచాల మండలం ఆరుట్ల గ్రామానికి చెందిన
ఆర్ యంపి డాక్టర్ అమంచ కృష్ణ (నాయి బ్రహ్మణ) కుమారుడు అఖిలేష్ వివాహవేడుక దండేటి కార్ శర్వ%శీ%చిపంక్షన్ హాల్లో శుక్రవారం జరిగింది. వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులు లాస్య(దివ్య) - అఖిలేష్ లను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ మంచాల మండలంకిసాన్ సెల్ అధ్యక్షుడు కావాలి బుగ్గ రాములు ముదిరాజ్, ఆరుట్ల గ్రామమాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు సుంకరి పాండరినాథ్ గౌడ్. సీనియర్ నాయకులు మాదగో ని రాజయ్య గౌడ్, మాధగోని జంగయ్య గౌడ్. వివాహ వేడుకకు హాజరైన వారిలో ఆరుట్ల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు రావుల బాషా,ఆరుట్ల యస్సీ సెల్ అధ్యక్షుడు కాంబాలపల్లి బుగ్గ రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు
మడపాకుల యాదగిరి, మొర సత్యనారాయణ ముదిరాజ్, దాసరమోని ప్రభాకర్ ముదిరాజ్ ,ముదిరాజ్ సంఘం నాయకుడు కావలి వెంకటేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరుట్ల గ్రామంలో జ్యోతిర్లింగ ఇరుముడి మహా పడి



**- పూజ కార్యక్రమంలో పాలోన్న**

**- వెదిరె వెంకట రమణారెడ్డి,**

**-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు**

**-మాధగోని జంగయ్య గౌడ్.**

మంచాల, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 21 మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో శివ స్వాములు 41రోజు శివ దీక్షా పూర్తి చేసుకొని శివాలయం ఆవరణలో గురు స్వామి నూక%శీ% నగేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జ్యోతిర్లింగ ఇరుముడి మహా పడి పూజ ఘనంగా నిర్వహించారు. శివాలయం ఆవరణలో శివ నామస్మరణంతో మారు మ్రోగింది. శివస్వాముల ఆటల పాటలతో జ్యోతిర్లింగ ఇరుముడి మహా పడి పూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి హాజరు అయిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు వెదిరె వెంకట రమణారెడ్డి, సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్ శివుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శివ స్వాములు
వెంకట రమణారెడ్డి రెడ్డి ని జంగయ్య గౌడ్ ను శాలువాతో ఘనంగా సన్మానించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ పడి పూజ కార్యక్రమంలో శివ స్వాములు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రామోజీ ఫిలిం సిటీ లో పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలి

## లిసిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య డిమాండ్.

ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ఫిబ్రవరి 21

శుక్రవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం శాసనసభ సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డికి రామోజీ ఫిలిం సిటీ ఇళ్లస్థలాల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ 2007 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం రామోజీ ఫిలిం సిటీ లోని నాగన్ పల్లి సర్వే నెంబర్ 189, 203లో పేదలకు కేటాయించిన ఇంటి స్థలాల సమస్యను రెవెన్యూ అధికారులు మరియు రామోజీ యాజమాన్యంతో మాట్లాడి పరిష్కరించాలని, పేదలకు ఇచ్చిన ఇంటి పట్టాలకు వెంటనే ఇంటి స్థలం చూపించి ఇంటి నిర్మాణానికి ప్రభుత్వమే ఐదు లక్షల రూపాయలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో 2006 సంవత్సరంలో రామోజీ ఆక్రమించిన ప్రభుత్వ భూముల్లో పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని పోరాటం చేసిన సందర్భంగా సిపిఎం నాయకులతోపాటు 57 మంది మీద క్రిమినల్ కేసులు పెడితే ఆరు సంవత్సరాలు కోర్టుల చుట్టు తిరిగామన్నారు. సిపిఎం పోరాటం చేసిన సందర్భంగా ఆ భూమిని ఆక్రమించుకోవడానికి రామోజీ యాజమాన్యం ప్రయత్నం చేసిన సందర్భంగా 2007లో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు ఇంటి స్థలం లేని పేదలకు 60 గజాల చొప్పున స్థలాన్ని కేటాయించడం జరిగిందన్నారు, పేదలకు ఇచ్చిన ఇంటి స్థలం రామోజీ యాజమాన్యం వారు ఆ స్థలం తమకు అనుకూలంగా ఉందని ఆ స్థలం బదులు ఇంటి స్థలాలకు వేరే సర్వే నెంబర్లలో భూమిని



కేటాయిస్తామని జిల్లా కలెక్టర్ గారికి మార్చి 2023లో వ్రాతపూర్వక లెటర్ ఇచ్చారు. కానీ అది కాగితాల వరకే పరిమితమై ఉందన్నారు. రామోజీ యాజమాన్యం పేదలకు వేరే చోట లేఅవుట్ చేసి రోడ్లు,డ్రైనేజీ, విద్యుత్తు సౌకర్యంతో డవలప్ మెంట్ చేసి ఇంటి స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చి మళ్లీ మాట మార్చిందన్నారు.

గత 17 సంవత్సరాలుగా ఇంటి స్థలాల కోసం లబ్ధిదారులు పోరాటం చేస్తున్న అధికారులు స్పందించటం లేదన్నారు. రామోజీ యాజమాన్యం వారు చర్చలకు వస్తామని చెప్పి చర్చలకు రావడం లేదన్నారు. లబ్ధిదారులకు కేటాయించిన స్థలాల్లోనే వారికి ఇంటి స్థలం ఇవ్వాలన్నారుఅనంతరం ఎమ్మెల్యే మాల్ రెడ్డి రంగారెడ్డి స్పందిస్తూ ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి తక్షణమే పరిష్కారం చేసి అర్హులైన లబ్ధిదారులందరికీ ఇంటి స్థలాలతో పాటు ఇంటి నిర్మాణ బాధ్యతలను కూడా రామోజీ యాజమాన్యం చూసుకునే విధంగా మాట్లాడతానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు సామెల్, మండల కార్యదర్శి బుగ్గరాములు, జిల్లా కమిటీ సభ్యులు జంగయ్య, పంది జగన్, మండల కమిటీ సభ్యులు ఆమనగంటి వెంకటేష్, సిహెచ్ నరసింహ, ఏ. నరసింహ, నాయకులు మాదుగుల కరుణాకర్ రెడ్డి, పి.యాదయ్య, జి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు, వేతనాలు వెంటనే ఇవ్వాలి

## ఈ నెల 24 జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా.. సీఐటీయూ

మంచాల, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 21మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు, వేతనాలు వెంటనే చెల్లించాలనిఈ నెల 24 వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు సీఐటీయూ మండల కన్వీనర్ పోచమోని కృష్ణ చెప్పారు. పెండింగ్ లో ఉన్న బిల్లులు వేతనాలు ఇవ్వాలని ఇవ్వాలని నేడు మధ్యాహ్న భోజన పథకం యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో మంచాల ఎం ఇ ఓ ఆఫీసులో వినతి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్రంలో 2400 మంది కార్మికులు పనిచేస్తున్నరని అన్నారు. నెలల తరబడి కార్మికులు బిల్లులు వేతనాలు సకాలంలో రాకపోయినా అప్పులు చేసి వంటలు చేసిపెడుతున్నామని అన్నారు. నెలల తరబడి బిల్లులు, వేతనాలు ఇవ్వకపోతే ఎలా వంట చేసి పెట్టాలని ఆవేదన వ్యక్తంచేశారు. అప్పులు చేసి వండి పెడుతున్న భోజనం బిల్లులే ఇవ్వకపోవడంతో అప్పులు చేసి పెట్టి ఇబ్బందుల పాలవుతుంటే ఇప్పుడు జావ కాసి పోయాలని వత్తిడి తెస్తున్నారని అన్నారు. అదనంగా జావ కాయడానికి బిల్లులు



ఇస్తేనే కాసిపోస్తమని చెప్పారు. 10 వ తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాసుల సందర్భంగా విద్యార్థులకు పెడుతున్న స్నాక్స్ కు డబ్బులు మాత్రం అడ్వాన్స్ గా వస్తున్నాయని చెప్పారు. వీటిని మధ్యాహ్న భోజన కార్మికుల ద్వారానే అందచేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాకముందు ఎన్నికల ముందు మా ప్రభుత్వం వస్తే మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు 10,000 వేతనం ఇస్తానని హామీ ఇచ్చి మేనిఫెస్టోలో పెట్టారు. ఆ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పెండింగ్ లో ఉన్న బిల్లులు వేతనాలు కూడా ఇవ్వలేక పోంతుందని విమర్శించారు. పెండింగ్లో ఉన్న బిల్లులు వేతనాలు వెంటనే ఇవ్వాలని లేని ఈ నెల 24 వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమం లో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజ యవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో మధ్యా హ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా కో శాధికారిసరిత, నాయకులు అలివేలు, భారతమ్మ పాల్గొన్నారు.